తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 11-04-2025 పేజీ :-20



# వరి ధాన్యం కొనుగోళ్లకు 234 కేంద్రాలు ఏర్పాటు

- 2,87,297, మెట్రిక్ టన్నుల వరి ధాన్యం అంచనా
- సన్నబియ్యానికి దొడ్డు బియ్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు
- రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత కలెక్టర్ బాధావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 10ప్రజా జ్యోతి :** జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ భవనంలో రబీ 2024-25 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అవగాహన సదస్సులో పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి అదనపు కలెక్టర్ అమరేందర్,ఆయా శాఖల అధికారులు, రైస్

2లో

# మాది పేదల ప్రభుత్వం

- ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావ్
- 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం
- పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే సన్న బియ్యం పంపిణీ
- మెదక్ బాలనగర్ ప్రాంతంలో 33/11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం,

2లో



# వ్యవసాయాన్ని ప్రత్యేకంగా ప్రోత్సహించేది కాంగ్రెస్ ప్రభుత్వం

- వ్యవసాయాన్ని ప్రత్యేకంగా ప్రోత్సహించేది కాంగ్రెస్ ప్రభుత్వం
- మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలకు అధిక ప్రాధాన్యత
- వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం
- జోగిపేట లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి దామోదర



2లో

అందోలు, (ప్రజా జ్యోతి): వ్యవసాయాన్ని ప్రత్యేకంగా ప్రోత్సహించేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని, అందుకు రైతులకు అన్ని రకాలుగా సహకరిస్తూ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని మంత్రి దామోదర అన్నారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం జోగిపేటలోని మార్కెట్ గంజిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రబీ సీజన్లో పండించిన దాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కొనుగోలు సెంటర్లను ప్రారంభిస్తుందని, జిల్లాలో ఏర్పాటు చేసే సుమారు రెండు వేల పైచిలుకు దాన్యం కొనుగోలు సెంటర్ల ఏర్పాటులో ఎక్కువగా మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయుటకు ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. తద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం అని పేర్కొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్ళకు 234 కేంద్రాలు ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

మిల్లర్లతో,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25,రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు పగడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లను చేయాలని,జిల్లా నుండి ఈ సీజన్లో (2,87,297) రెండు లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల తొంభై మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని, జిల్లాలో 234 ( ఐకెపి సెంటర్లు 70, మెప్మా సెంటర్లు 4,%ాజా% సెంటర్లు160, ) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు,ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం వరి ధాన్యం క్వింటాల్ కు రూ 2320/-సాధారణ వరి రకంనకు రూ. 2300/- లు,సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూ.లు బోనస్ చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 15 లోగా 234 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని,కోనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన నాటి నుండి మిల్లులకు తరలించే వరకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. సన్నబియ్యానికి,దొడ్డు బియ్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు త్రాగునీరు,షామియానా,కుర్చీలు ఏర్పాటు చేయాలని,ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.ధాన్యం సేకరణ కు సంబంధించిన వివరాలను ట్యాబ్ లో ఎంట్రీ ఏరోజు కారోజు పూర్తిచేయాలని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,ఎవైన సంఘటనలు సంబంవించినట్లయితే వెంటనే పై అధికారుల దృష్టికి వెంటనే తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి దాన్యం తరలింపునకు,లారీల కొరత ఏర్పడకుండా చూడాలని ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడిక్లీనర్లు, తేమశాతం కొలుచు మిషన్ లు అందుబాటులో ఉండాలని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చె ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గన్ని బ్యాగుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,తూకాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరిగిన బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.




# వ్యవసాయాన్ని ప్రత్యేకంగా ప్రోత్సహించేది కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు సన్న బియ్యం అందించడం కోసమే రైతులు పండించే సన్న వడ్లకు క్వింటాలుకు 500 బోనస్ చొప్పున ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి ఈ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా తమ ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించి వాటి అమలుకు చర్యలు తీసుకుంటుందన్నారు.

**జోడు లింగాల జోగినాథుని కళ్యాణం కమనీయం**

జోగిపేట జోడు లింగాల జోగినాథుని ఆలయంలో గురువారం మధ్యాహ్నం కమనీయంగా సాగిన శివపార్వతుల కళ్యాణంలో మంత్రి దామోదర పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన అనుచరులతో కలిసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జోగినాథ్ ఆలయం వద్ద జరిగే శివపార్వతుల కళ్యాణ ఉత్సవంలో ప్రతి ఏటా దామోదర పాల్గొనటం పరిపాటి.

**వ్యవసాయం దండగ కాదు పండగ**

జోగిపేట డివిజన్ ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన మంత్రి దామోదర వ్యవసాయం దండగ కాదు పండగ అని ఆ దిశగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. తాడ్దాన్ పల్లి ఎక్స్ రోడ్ వద్ద ఎంఎస్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఆనాటి ఇందిరాగాంధీ కాలం నుంచి ఈనాటి వరకు రైతులకు బాసటగా ఉండాలని ఆరాటపడే పార్టీ అని అన్నారు. 'వ్యవసాయం దండగ కాదు పండగ' అని ఆనాడు ప్రకటించింది రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలి. రైతులకు బాసటగా ఉండాలి. వ్యవసాయ రంగాన్ని తగు విధంగా ప్రోత్సహించాలి. అవసరమైన చోట్ల లిఫ్టులు, ప్రాజెక్టులు నిర్మించాలి. ఆ దిశగానే అందోల్ ప్రాంతంలో రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడు సింగూరు కాలువల నిర్మాణం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 100 కోట్లతో ఆనాడు కాలువల పనులు పూర్తి చేసుకుంటే గడిచిన పదేళ్ల కాలంలో ఆ కాలువలను పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని, కనీసం పూడికలు తీయలేక పోయారని అన్నారు. మళ్ళీ ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నీటి వృధాను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ఆ కాలువలకు 170కోట్లతో సీసీ లైనింగ్ పనులకు టెండర్లు వేసి, పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి పట్ల తనకు తానే పార్టీకి ఉన్న నిబద్ధత స్పష్టం అవుతుందని అన్నారు.



# మాది పేదల ప్రభుత్వం

మెదక్ (ప్రజాజ్యోతి ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇటీవల ప్రారంభించిన సన్న బియ్యం లబ్ధిదారుడు కట్రోత్ శివ ఇంట్లో గురువారం నాడు మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సహ సహపంతి భోజనం ఈ సందర్భంగా స్థానిక మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద , ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు.మా ప్రభుత్వం పేదల ప్రభుత్వంని పేదల కోసం పరితపించే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని ఉద్దేశ్యంతో వున్నారని తెలిపారు. అనంతరం గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. భవిష్యత్ లో విద్య, వైద్యం రంగాలను మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందు కెళతామన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించడం ధ్యేయంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామని శాసనసభ్యులు వెల్లడించారు. అంతకుముందు నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ సీ శంకర్, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## జాతర నేపథ్యంలో ఎల్లమ్మ ఆలయ ఆదాయ, వ్యయ టెండర్లు

హుస్నాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):



దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం హుస్నాబాద్ దేవాలయ ముఖమండపం నందు గురువారం ఆదాయ, వ్యయ టెండర్లకు వేలములు నిర్వహించడం జరిగింది. పూజా ద్రవ్యములు టెంకాయలు అమ్ముకొనుట 323000, చీరలు కనుములు ప్రోగు చేసుకొని అమ్ముకొనుట 318000, జాతర తర్వాత10 నెలల వేలం కొబ్బరికాయలు అమ్ముకొనుట వస్త్రములు ప్రోగు చేసుకొని అమ్ముకొనుట 356000, మిశ్రమ బియ్యం ప్రోగు చేసుకొనుట192000, పచ్చి కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనుట 100000, వ్యయం వేళములు పారిశుద్ధ్యం 40000, ఎలక్ట్రికల్ డెకరేషన్ 69000, కేటరింగ్ ఒక టి, టిఫిన్, భోజనం 80 రూపాయలు, తడకల పందిర్లు 5 వేల ఫీట్లు క్యూలైన్లు 30000 రూపాయలకు టెండర్ నిర్వహించారు. లడ్డు, పులిహోర ప్రసాదముల వేళము వేలము పాటదారులు రానందున వాయిదా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, కార్యనిర్వాహన అధికారి కిషన్ రావు, మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ, పూదరి చంద్రమౌళి , బత్తిని లక్ష్మయ్య, పూదరి శ్రీనివాస్, మాటూరి గోపి , పచ్చిమట్ల శివ , పచ్చిమట్ల నరేష్, బొమ్మగాని రాజయ్య, బొమ్మగాని సది , మాజీ ధర్మకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల రథోత్సవం

### ఇందుప్రియాల్‌లో ఆధ్యాత్మిక శోభ



రాయపోల్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :

దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా గురువారం స్వామివారుని రథంపై ఊరేగారు. ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని గ్రామంలోని ఊరేగించారు. యువకుల కేరింతలు .నృత్యాలు బాజా బాజంత్రిల మద్యరాములోరి రథోత్సవం ముందుకు సాగడంతో దారి పోడవున యువకులు.గ్రామస్తులు.మహిళలు మంగళ హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సీత సమేతుడైన శ్రీరామచంద్రమూర్తి విమాన రథంపై గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అంతకుముందు రథోత్సవం ముందు వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త అన్నారెడ్డి సుభాష్ రెడ్డి దంపతులు. విజయ రాజ్యంతొ పాటు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకుని రథోత్సవాన్ని లాగారు. గ్రామ పురవీధుల్లో రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడంతో భక్తి పరవస్యం పెంపొందించింది. రథోత్సవంలో పాల్గొన్న భక్తుల కోసం అన్నారెడ్డి సుభాష్ రెడ్డి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో రథోత్సవం విజయవంతం అయ్యింది.

# తెలంగాణ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ**
**- తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్**

రాయపోల్ ఏప్రిల్ ప్రజా జ్యోతి:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి హామీలను అమలు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్ అన్నారు. గురువారం రాయపోల్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులలకు,జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. జర్నలిస్టుల భవిష్యత్ కార్యాచరణ ఈ సమ్మేళనంలో రూపొందించడం జరుగుతుందన్నారు.తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి ఫోటో, వీడియో,ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు. ఏప్రిల్ 13 వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, జర్నలిస్ట్ నాయకులు ఆనంద్ రావు, చంద్రకాంత్ రెడ్డి,ప్రవీణ్, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు మన్నే గణేష్,కొంగరి శ్రీనివాస్, ఉషనగళ్ళ నర్సింలు, ఇంద్రకరణ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మనమే పరిరక్షించుకుందాం

సిద్ధిపేట (ప్రజా జ్యోతి)



రాజ్యాంగాన్ని మనం అందరం కలిసి పరిరక్షించుకుందాం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ. పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను పట్టణంలోని 31 32 43 వ వార్డులలో వార్డ్ కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం పూర్ణిమ వహబ్ బైరి సాయి ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ. పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ గురువారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడడంతో అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందరి బాగోగులు కోసం రాజ్యాంగాన్ని రచించారు అని అన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి రాజ్యాంగం రాస్తే ఆ వ్యక్తిని అవమానించేలా కేంద్ర బిజెపి ప్రభుత్వం అవమానం చేస్తున్నది అని అన్నారు. అధికార అహంతో రాజ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తున్నది అని అన్నారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని ప్రజలు త్వరలోనే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారు అని అన్నారు. రాజ్యాంగాన్ని మనం అందరం కలిసి పరిరక్షించుకోకపోతే మన హక్కులు కూడా కేంద్ర ప్రభుత్వం హరించుకుపోతుంది అని అన్నారు. అన్ని వర్గాల వారితోపాటు మైనార్టీ వర్గానికి కూడా బిజెపి ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గంప మహేందర్ బొమ్మల యాదగిరి మార్క సతీష్ గౌడ్ ముద్దమ్ లక్ష్మి పూజల గోపికృష్ణ. కరీముద్దీన్ వహీద్ ఖాన్ నర్సింగ్ యాదవ్ గయాజుద్దీన్ చాంద్ సంతోషా అజ్మాత్ అర్షాద్ నజ్జు. రేణుకా మార్క పద్మ.సలీం. స్రవంతి రజిని సన ఇమ్రాన్ అలీ రాకేష్ సాయి పాల్గొన్నారు

## టాలెంట్ టెస్టులో గోల్డ్ మెడల్ ర్యాంకు సాధించిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని బోనాల ఆధ్య




సిద్దిపేట ప్రజాజ్యోతి:

సిద్దిపేట శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న బోనాల ఆద్య (ఎడ్యుకేషన్ ఇంగ్లీష్ టాలెంట్ సర్చ్ ఒలింపిడ్ టాలెంట్ టెస్ట్ ) లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు గోల్డ్ మెడల్ సాధించి మెరిట్ సర్టిఫికెట్, గోల్డ్ మెడల్, ట్యాబ్ సాధించినది. గురువారం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ను కలవగా అభినందించి భవిష్యత్తులో మరిన్ని టాలెంట్ టెస్ట్ లలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ప్రతి తల్లిదండ్రులు చదువు, క్రీడల విషయంలో పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆద్య తల్లిదండ్రులు మల్లేశ్, సంధ్యారాణి, స్కూల్ ప్రిన్సిపల్ హైమదుల్లా బేగ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువుకు పుస్తే మట్టెలు పంపిణీ

జగదేవపూర్‌బీ ఏప్రిల్10(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ ఉమ్మడి మండలం రాయవరం గ్రామానికి చెందిన నిరుపేద వధువు గురువారం సామాజిక కార్యకర్త బుడిద రమేష్ గౌడ్ ఉచితంగా పుస్తే మట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సామాజిక కార్యక్రమాలు చేయాలన్న లక్ష్యంగా ఉచితంగా నిరుపేదలకు పుస్తె మట్టెలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు యువత కావాలని సూచించారు. సామాజిసేవలో యువత ముందుండాలని చెప్పారు. తమ వంతు ఎప్పుడు సేవ కార్యక్రమాలలో ముందుంటానని గ్రామంలో ఏ ఆపద వచ్చినా తను ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీనివాస్, శ్రీశైలం యువకులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతికి ముస్తాబైన కల్పనా ఆంజనేయస్వామి ఆలయం...



నారాయణఖేడ్ పట్టణంలోని కల్పనా ఆంజనేయ స్వామి ఆలయం హనుమాన్ జయంతికి సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శని వారం ఉదయం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయా కార్యక్రమాలు విజయవంతం చేసి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి హనుమాన్ కృపా కటాక్షాలు పొందగలరని ఆలయ నిర్వహణ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. అనంతరం సాయంత్రం 6:30 నుండి సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## ఘనంగా అంగన్వాడి కేంద్రంలో స్కూల్ డే వేడుకలు



జహీరాబాద్, ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి న్యూస్)

మొగుడంపల్లి మండ లంలో అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఘనంగా స్కూల్ డే వేడుకలు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెడికల్ ఆఫీసర్ సింఫోనియా, అంగన్వాడి సూపర్వైజర్ సద్గుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని టీచర్లను ఆదేశించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప, అంగన్వాడీ టీచర్లు కరుణ, రెహనా, తుల్జమ్మ, రజిని, సరస్వతి, ఉమారాణి, ఆశ వర్కర్ మెరాజ్ బేగం, తల్లిదండ్రులు, అంగన్వాడీ ఆయాలు, గ్రామస్తులు, చిన్నారులు పాల్గన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యయత్నం

**సి పీ ఆర్ చేసి ప్రాణం కాపాడిన పోలీస్**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 10:** ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు ప్రయత్నించిన చేదు ఘటన శివ్వంపేట మండలం దేవయ్యగూడెం తండాలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవయ్య గూడెం తండాకు చెందిన లున్సవత్ రాజు మద్యం మత్తులో తండ్రితో గొడవపడి ఇంట్లోకి వెళ్లి ఆత్మహత్యకు యత్నించాడు,కుటుంబ సభ్యులు పోలీస్ లకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన పోలీసులు సంఘటన స్థలం కి చేరుకొని తలుపులు పగలగొట్టి రాజు ను కిందికి దింపారు,సి పి ఆర్ చేసి మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి హాస్పిటల్ తరలించారు, బాధితుడు కుటుంబ సభ్యులు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

# పౌష్టికాహారంతోనే పిల్లలు గర్భిణీలు ఆరోగ్యంగ ఉంటారు

**ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా**



**రాయపోల్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :** రాబోయేతరం ఆరోగ్యవంతంగా ఉండాలంటే పౌష్టికాహారం అందించాలని పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు తప్పనిసరి పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. గురువారం రాయపోల్ మండలం రామారం అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ లో భాగంగా చేతుల పరిశుభ్రత, రక్తహీనత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయని, సంపూర్ణ ఆరోగ్యంతో పాటు చిన్నారులకు ఆహారం, ఆట, పాటలు, ప్రేమతో విద్యనందించే అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే చిన్నారులు పాఠశాలలకు భయం లేకుండా వెళ్లడానికి చదవడం,రాయడం, జ్ఞాపకశక్తితో పాటు మెదడు అభివృద్ధి చెందాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతోపాటు బొమ్మలు వేయించడం, మాట్లాడించడం, ఆహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ పోషణ పక్వాడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తహీనత తగ్గించేందుకు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆకుకూరలతో పాటు చిరుధాన్యాలను అందిస్తామని,రాగులు, జొన్నలు, పెసర్లు, సజ్జలు, బబ్బర్లు, ఉలువలు, పప్పులు మొదలగు వాటిని ఆహారంగా అందిస్తామని తెలిపారు. చేతి పరిశుభ్రత వలన కలిగే లాభాలు అపరిశుభ్రత వల్ల కలిగే సమస్యల పై అవగాహన కల్పించారు. మనం ప్రతిరోజూ తినే ఆహార పదార్థాలను చేతుల ద్వారానే తీసుకుంటామని అలాంటి చేతులు అపరిశుభ్రంగా ఉంటే అనేక కంటికి కనపడని సూక్ష్మజవులు క్రిములు చేతులపై ఉంటాయని, మనలాగే చేతులను శుభ్రం చేసుకోకుండా ఆహారాన్ని తీసుకుంటే అనారోగ్యానికి గురవుతున్నారు. తప్పనిసరిగా మలవిసర్జనకు తర్వాత భోజనానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవడాన్ని ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఆ తర్వాతనే ఆహారపదార్థాలను భుజిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పున్నమ్మ , సరస్వతి, ఆయా రేణుక, గర్భిణి, బాలింత మహిళలు,

# హస్తం పేదల నేస్తం



**జగదేవపూర్: ఏప్రిల్10(ప్రజాజ్యోతి) :** హస్తం పేదల నేస్తం అని, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని అనంతసాగర్, తిమ్మాపూర్ గ్రామాల్లో నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవనం దగ్గర గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేతకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగం మన హక్కు అని అన్ని వర్గాల ప్రజలు రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని చెప్పారు. అలాగే భూభారతితో గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, గ్రామ కమిటి అధ్యక్షుడు మహేష్, మాజీ ప్రజాప్రతినిధులు మల్లేశం, భాస్కర్ రెడ్డి, కరుణాకర్, నాయకులు రామ్, మునీర్, అజీజ్, యాదగిరి, నరసింహ రెడ్డి, రాజిరెడ్డి, దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

కొల్చారం (ప్రజాజ్యోతి )

మండలం లోని వరిగుంతం గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి వార్షిక మహోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామ పురోహితు లు సాంబశివశర్మ ఆధ్వర్యం లో వేద మంత్రోచ్చరణల మధ్య గురువారం శ్రీ పెద్దమ్మ తల్లి కల్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకకు శ్రీధర్ గుప్తా హాజరై పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మాజీ జెడ్పిటిసి ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో హాజరైన అతిథులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ సిఎస్ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, ముత్యంగారి గోవర్ధన్, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు ముత్యంగారి రాజు, ఉపాధ్యక్షులు చిన్నారపు రమేష్, ఆది లక్ష్మయ్య, చిన్నారపు శంకరయ్య, పండరి గౌడ్, సత్యం గౌడ్, తిమ్మయ్యగారి మొగులయ్య గౌడ్, జోగిపేట విట్టల్ గౌడ్ సత్యా గౌడ్, శేఖర్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలి

**మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్**

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 10.



రైతులు ధాన్యం లో తీమ శాతం 17 ఉండేలా చూసుకొని నాణ్య మైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు రావాలని మండల వ్యవసాయ అధికారి ని స్వప్న జాదవ్ సూచించారు గురు వారం మండల పరిధి వెల్మకన్న గ్రామంలో వరి కోసే పంట పొలాలను ఆమె క్షేత్రస్థాయిలో సందర్శించారు దీనిలో భాగంగా హార్వెస్టర్ డ్రైవర్ కు ఆర్ పి ఎం 18-20 ఉండేలాగా చూడాలని, బ్లోయార్ ఆన్ లో ఉంచాలని మరియు బి 2 గేర్ లో హార్వెస్టర్ నడపాలని హార్వెస్టర్ డ్రైవర్ కు సూచించారు. రైతులకు తేమ శాతం 17 ఉండేలా చూసుకోవాలని, కోత సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు,నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే వరి కొనుగోలు కేంద్రాలకు తరలించాలి అని తెలపారు. ఈ కార్యక్రమంలో ఏ వో స్వప్న , ఏ ఈ ఓ సాహితి, రైతులు పాల్గొన్నారు.

## గాంధీచౌరస్తా బ్రిడ్జి పనులు
# పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా



చేర్యాల (ప్రజాజ్యోతి):

జనగామ-సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేర్యాల పట్టణంలోని గాంధీచౌరస్తా వద్ద నత్తనడకన కొనసాగుతున్న బ్రిడ్జినిర్మాణం పనులను గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి పనులు చేపట్టి కొన్ని నెలలు గడిచినా అర్ధాంతరంగా రోజులతరబడి నిలిపివేస్తుండటంతో దుమ్ము, దూళి వెదజల్లుతూ ప్రజలు, ప్రయాణీకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయమై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం బ్రిడ్జి పనులు పరిశీలించారు. పనుల్లో జాప్యం కారణాలతో పాటు స్థానికులు, చుట్టుపక్కలవారు పడు తున్న ఇబ్బందులు అడిగితెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. పనుల్లో జాప్యం జరుగుతుండటంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, నిర్లక్ష్యం తగదంటూ మందలించారు.కడవేర్గు, నాగపురి దారిలో నెలకొన్న ఇక్కట్లుతో పాటు స్థానిక కుడిచెరువుకువెళ్లే మార్గాలకు ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారని అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జితో పాటు రోడ్డునిర్మాణానికి సంబంధించిన మ్యాపులతో రావాలని సూచించారు. పనులు వేగవంతం చేయించి త్వరితగతిన పూర్తిచేయాలని, పట్టణానికి శోభ ఇనుమడింపచేసేలా తీర్చిదిద్దాలని సూచించగా, 45రోజులలో పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కాగా బ్రిడ్జి నిర్మాణం పనుల నేపథ్యంలో కడవేర్గు దారిలోని జనావాసాల కు తాగునీరు రావడం లేదని స్థానికులు ఆవేదన వెలిబుచ్చగా, మునిసిపల్ కమీషనర్ నాగేందర్ కు తాగు నీరు సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం
## జిల్లా కార్యవర్గంలో ఇద్దరికి చోటు



**చేర్యాల (ప్రజాజ్యోతి):** తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా కార్యవర్గంలో చేర్యాల ప్రాంతం నుంచి జిల్లా ఉపాధ్యక్షులుగా గజ్జల సురేందర్ (చేర్యాల), జిల్లా సహాయ కార్యదర్శిగా మల్లుని పార్లు (చిట్యాల) లను ఈనెల 3వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గురువారం వారిని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు శాలువాతో సత్కరించారు.

## నోటి పరిశుభ్రతతోనే శరీర ఆరోగ్యం
### పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా

హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :



నోటి ఆరోగ్యంతోనే శరీర ఆరోగ్యం అని ఎండీఎస్, పీహెచ్ డీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా అన్నారు. నోటి ఆరోగ్య సమస్యలు, దంతక్షయం పిల్లలను, పెద్దలను ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. పేలవమైన నోటి పరిశుభ్రత అలవాట్లు, కార్బోనేటేడ్ పానీయాల వినియోగం సమస్యకు దోహదం చేస్తాయన్నారు. దంత సంరక్షణను నిర్లక్ష్యం చేయడం నొప్పి, అసౌకర్యం, దంతాల నష్టం, ఖరీదైన చికిత్సల అవసరానికి దారి తీస్తుందన్నారు. లవంగం, వేప, అల్లం వంటి ఆయుర్వేద పదార్థాలతో సమృద్ధిగా ఉన్న డాబర్ రెడ్ పేస్ట్ ఫలకం నిర్మాణం, బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా సహజ రక్షణను అందిస్తుందన్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తితో
# ప్రజాపాలన ప్రభుత్వం ముందుకు పోతుంది

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):

కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. దేశానికి జ్యోతిబాపులే అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహోన్నతమైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని భార్య



సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహోన్నతుడు అన్నారు. కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతి బాపులే ను స్మరించుకుంటూ ప్రగతి భవన్ కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యా కు ఇచ్చిన ప్రాధాన్యత తో వెనబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా ముందుకు వెళ్తున్నాయి. తెలంగాణలో సామాజిక న్యాయం కోసం దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసుకున్నామని వెల్లడించారు. బీసీలకు 42 శాతం రాజకీయ విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు పెంచడానికి చట్టం చేసుకున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలతో ముందుకు పోతున్నామని వెల్లడించారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి అధికారికంగా నిర్వహించాలి

జగదేవపూర్: ఏప్రిల్10(ప్రజాజ్యోతి)

ప్రపంచ మేధావి భారతరత్న అవార్డు గ్రహీత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి అధికారికంగా నిర్వహించాలని దళిత సంఘం సీనియర్ నాయకులు మాసపక యాదగిరి అన్నారు. గురువారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ మేధావి భారతరత్న అవార్డు గ్రహీత భారతీయ న్యాయవాది ఆర్థిక వేత్త సామాజిక సంస్కర్త రాజకీయ నాయకుడు న్యాయవాది నాయక శాఖ మంత్రి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి అధికారికంగా నిర్వహించాలన్నారు. ఒక దళిత జాతికే కాకుండా




అన్ని వర్గాల ప్రజలకు మహిళలకు సమానత్వం హక్కులు కల్పించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంలో కమ్యూనల్ అవార్డులో ప్రత్యేక ఓటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వంతో కొట్లాడి ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుడని సందర్భంగా గుర్తు కొంతమంది నాయకులు ప్రత్యేక ఓటర్లను తీవ్రంగా వ్యతిరేకించారు. అంబేద్కర్ భారతదేశ కోసం తన కుటుంబాన్ని పణంగా పెట్టిన ఒక గొప్ప వ్యక్తిని అన్నారు. దళితులకు, సబ్బండ వర్గాల కొరకు రాజకీయ హక్కులు పోరాడిన మహనీయులు అని తెలిపారు. ప్రతి గ్రామంలో మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి అధికారికంగా నిర్వహిస్తూ గ్రామాల్లో అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రజలకు అధికారికంగా విన్నవించాలన్నారు. ప్రతి గ్రామంలో పల్లెల్లో అంబేద్కర్ జయంతి అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కేంద్ర మంత్రి వ్యాఖ్యలు అవమానకరం

యాలాల్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి

కేంద్రమంత్రి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడడం బాధాకరమని పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను మండల పరిధిలోని ముద్దాయి పేట గ్రామం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ రాసిన గొప్ప రాజ్యాంగం వల్ల ప్రతి పౌరుడు సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం సమాన ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ తమతో కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం అధ్యక్షులు శ్రీధర్ ఏఎంసీ చైర్మన్ బాల్ రెడ్డి వైస్ చైర్మన్ నర్సిరెడ్డి వికారాబాద్ జిల్లా కోఆప్షన్ సభ్యుల అక్బర్ బాబా డైరెక్టర్ గోనె శీను డైరెక్టర్ రాజు డైరెక్టర్ మొగులప్ప దేవనూర్ కాసిం కమల్పూర్ మాజీ సర్పంచ్ బసవరాజ్ మధుసూదన్ రెడ్డి అగ్గనూరు మాజీ సర్పంచ్ బీమప్ప కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్, ఇన్స్పెక్టర్ నరసింహులు**



కూకట్ పల్లి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి లోని సంస్కృతి పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుక ఉత్సవ లను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహులు ముఖ్య అతిథులు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లలు పెదదోరణ తో పోవడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా పిల్లలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాజీవ్ గృహాల ప్రాంతంలో సంస్కృతి పాఠశాల ఉన్నత విలువలతో విద్యాబుద్ధులను నేర్పిస్తుందని తెలిపారు. ఇలాంటి పాఠశాలలో చదివించడం గొప్ప విషయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ట్రాపసా గ్రేటర్ కుతుబులాపూర్ నాయకులు వినోద్ జాదవ్, వెంకటేష్, నరసింహులు గౌడ్, దయాకర్, శ్రీశైలం, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్, సంస్కృతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు గౌడ్, కరస్పాండెంట్లు ప్రవీణ్, నరేందర్, మధు, శ్యాం, స్థానిక నాయకులు వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, పరుశురాం, ప్రభాకర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ లో అన్ని కూడళ్లను సుందరికరిస్తాం

**గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**




శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గచ్చిబౌలి జంక్షన్,నల్లగండ్ల తెల్లాపూర్ చౌరస్తాల వద్ద చేపట్టి న సుందరికరణ పనులను విద్యుత్తు వెలుగులతో అభివృద్ధి చేసిన కూడలిలను పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కూడలి ని సుందర శోభిత వనం గా తీర్చిదిద్దుతామని, అభివృద్ధి చేసిన జంక్షన్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందనీ అన్నారు. అన్ని హంగులతో ,సకల సౌకర్యాలతో కూడలిని అభివృద్ధి చేయడం జరిగింది, ప్రజలు, వాహన దారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలిలను తీర్చి ద్దిద్దడం జరిగిధన్నారు. చక్కటి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన పచ్చదనంతో కూడిన కూడలిలను ఏర్పాట్లు చేయడం జరిగినది, పిల్లలు, వృద్ధులు, ప్రజలు కాసేపు సేద తిరడానికి అనువుగా,కూర్చోడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో ప్రతి కూడలి ని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.గచ్చిబౌలిని ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దే దిశగా ప్రతి కూడలిని ఒక పరిపూర్ణ రూపంలో అందు బాటులోకి తెస్తున్నాం. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక నేతలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో....

# కేంద్రం కుట్రలను తిప్పి కొడదాం






**- రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలతో రిజర్వేషన్లకు ముప్పు**

**- కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించడే బిజెపి విధానం**

**- ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి**

పరిగి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు పరిగి పట్టణంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో స్థానిక నాయకులతో కలిసి డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. పెద్ద పెద్ద కుబేరుల కాసేందుకే రాజ్యాంగ సవరణకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. వీటిని తిప్పి కొట్టే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఏఐసీసీ అగ్రనేత చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజలు, ముఖ్యంగా అనగారిన వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చి బిజెపి మాట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాలల్లో డబ్బులు జమ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పైసా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయడం లేదని అన్నారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడుపులు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు, మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్ జిల్లా, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలాద్రి శ్రీనివాస్ గుప్తా,బాదం శ్రీను, దండు అశోక్, సర్వర్, చిన్న నరసింహులు, రాజ పుల్లారెడ్డి, యాదయ్య యాదవ్, వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు సాయి రెడ్డి, రామకృష్ణారెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు సురేఖ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ రజతోత్సవ సభ ను విజయవంతం చేద్దాం...

**-మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

పరిగి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)



వరంగల్ లో ఈ నెల 27 న నిర్వహించనున్న రజతోత్సవ సభ ను విజయవంతం చేయడానికి గురువారం వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఈ అంతర్గత సమావేశంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తో కలిసి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సమావేశంలో భాగంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 27 ఏప్రిల్ తో 25 సంవత్సరాలు కావోస్తున్న శుభ తరుణంలో వరంగల్ లో నిర్వహించబోయే రజతోత్సవ సభకు బిఆర్ఎస్ పార్టీ నాయకుల తో పాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వరంగల్ బారీ బహిరంగ సభకు వికారాబాద్ జిల్లా నుంచి 150 నుండి 200 వరకు ప్రత్యేక బస్సులలో అలాగే నాయకులు, కార్యకర్తల సొంత వాహనాలలో బయలుదేరడం జరుగుతుందని తెలిపారు.

సమావేశానికి బయలుదేరే ముందు ఉదయం జిల్లాలోని అన్ని పంచాయతీలు, వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

అనంతరం రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించిన చలో వరంగల్ పోస్టర్ ని విడుదల చేశారు.

ఈ సమావేశంలో రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు, జిల్లాలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, మాజీ ఏయంసి చైర్మన్ లు, కార్యనిర్వాహక అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. 7


## ఎన్కెపల్లిలో వీర హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



చేవెళ్ల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):

హనుమాన్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 12 న చేవెళ్ల పట్టణంలో నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్రకు హిందువులు పెద్ద ఎత్తున తరలిరావాలని డీలర్ మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డీలర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ సమాజం ఏకం కోసం నిర్వహించే వీర హనుమాన విజయయాత్రలో ప్రతి ఒక్క హిందూ బంధు పాల్గొని హిందువుల ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.ప్రతి కార్యకర్త నిష్ఠతో ధర్మం కోసం పనిచేయాలన్నారు. హిందువుల సంఘటితం కోసం పేద, ధనిక, నిమ్న, అగ్రవర్ణాల భేదం లేకుండా రాజకీయాలకతీతంగా హిందువులంతా సంఘటితమై నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు నరసింహారెడ్డి, కురువ నరసింహులు, అల్లం అనిల్, నరసింహులు, రుక్కయ్య, రాములు, సత్తయ్య, లింగం గౌడ్, మున్నూరు శ్రీకాంత్, కందికొండ మహేందర్, బేగరీ శ్రీకాంత్, తాటికొండ కరుణాకర్, శ్రీకాంత్ (చింటు) నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరేందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్ జన్మ దిన వేడుకలు



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):

మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమళ్ళ వీరేందర్ గౌడ్, బందారు శ్రీనివాస్ ముదిరాజ్ ల జన్మదిన సందర్భంగా మియాపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ దోర్నాల రవికుమార్ గౌడ్ అధ్వర్యంలో శాలువ తో సత్కరించి వీరేందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్ లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కడుకుంట్ల రాంబాబు, పత్తి ప్రవీణ్ , నర్సింలు నాయి , ఓంకార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ ముదిరాజ్, బందారు మహేందర్ ముదిరాజ్, తిరుపతి వడ్డెరాజ్ , దినేష్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తాంద్ర రాంచందర్ గౌడ్, మన్నె విజయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గొర్రెల మందపై కుక్కల దాడి.. 50 గొర్రెలు మృతి

చేవెళ్ల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):

గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 50 గొర్రెలు మృతి చెందిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన అనంతయ్య గొర్రెలు కాస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం సాయంత్రం గొర్రెలను ఇంటి పక్కన మందుల కొట్టి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 47 గొర్రె పిల్లలు 6 గొర్రెలపై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. గురువారం ఉదయం లేచి చూడగా గొర్రెలు మిగతా జీవులుగా పడి ఉండడం చూసి అనంతయ్య బోరున విలపించాడు. ఈ సంఘటనలో ఐదు లక్షల వరకు నష్టం జరిగిందని తెలిపారు. అప్పటికి గొర్రెలు చనిపోయినట్లు తెలిపారు.గొర్రెలను కాస్తూ జీవనం కొనసాగిస్తున్నామని, గొర్రెల పెంపకం పైనే, మా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, ప్రభుత్వం తమకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దొంగతనాల నివారణపై పోలీస్ శాఖ సూచనలు

**-ఇండ్లకు భద్రతపరమైన సిస్టం ఏర్పాటు చేసుకోవాలి**

**-విలువైన వస్తువులపై తగు జాగ్రత్తలు అవసరం**

**-పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్**





తాండూర్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :-

తాండూరు పట్టణంలో జరుగుతున్న దొంగతనాల నివారణ పై పోలీస్ శాఖ ద్వారా పలు సూచనలు చేశారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి (ఐపీఎస్ ) తాండూర్ డీఎస్పీ బాల కృష్ణ రెడ్డి ల ఆదేశాల మేరకు తాండూర్ పట్టణ పరిసర ప్రాంతాల్లో జరిగిన దొంగతనాల పైన ప్రత్యేక నిఘా పెట్టిన పోలీస్ శాఖ ప్రజలకు మరింతగా అవగాహన కల్పించడం కోసం ఓ ఆటో కు మైకు అమర్చి పట్టణ ప్రజలకు కీలకమైన సూచనలు జారీ చేస్తున్నారు.

ఈ సందర్భంగా పట్టణ సీఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ మీ ఇండ్లకు వేలాడతీసే తాళాలు వేసి దూర ప్రాంతాలకు వెళ్ళే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు, బంగారం ఆభరణాలపై జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విలువైన బంగారు ఆభరణాలను గుర్తింపు పొందిన బ్యాంకు లాకర్లలో కాని ఇతర భద్రత గల చోట దాచుకోవడం ఉత్తమమైనదిగా భావించి తగు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బీరువా తాళం చెవులు కనిపించని చోట జాగ్రత్తగా దాచుకోవాలన్నారు. అదేవిధంగా వాహనాలను ఇంటి వద్దనే పార్క్ చేసి తాళం చెవులు వెంట తీసుకుని వెళ్లే మంచిదన్నారు. ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ సిస్టం ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు.ఇండ్లకు బయట ఫుట్ పాట్ లపై విక్రయించే నాసిరకం తాళాలు వాడొద్దన్నారు. ఇంటి తలుపుల ముందర ఎప్పటి మాదిరిగానే చెప్పులు ఉంచడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.గేటుకు లోపల భాగం నుంచి తాళం వేయాలని సూచించారు. బయటకు వెళ్ళేటప్పుడు ఇంట్లో బయట లైట్ వేసి ఉంచలన్నారు. అలాగే పేపర్ బాయ్ పాలు వేసే వాళ్లను మీరు లేని రోజులలో రావద్దనే సూచనలు చేయాల్సిందిగా కోరారు.

### నమ్మకమైన వాచ్ మెన్‌లను మాత్రమే నియమించుకోవలన్నారు.

ఎక్కువ రోజుల పాటు ఊరికి వెళ్ళేటప్పుడు మీకు నమ్మకమైన వారికి సమాచారం ఇవ్వడంతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్ లో తగు సమాచారం ఇవ్వడం మర్చిపోవద్ద న్నారు.నమ్మకస్తులకు ఫోన్ ద్వారా ఇంటి సమాచారం పై ఎప్పటి కప్పుడు ఆరాతీయాలన్నారు. పైన తెలిపిన సూచనలు అన్ని కూడ పోలీస్ శాఖ ఉన్నతా అధికారుల సూచనల మేరకే చెప్పామనే దానిపై పట్టణ సీఐ సంతోష్ కుమార్ గుర్తు చేశారు.

# అంగన్వాడీ పోషకం ఆరోగ్యానికి మహాభాగ్యం..!

### డాక్టర్ కల్పన

నందిగామ, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):

కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో అంగన్వాడీ రత్నమ్మ ఆధ్వర్యంలో పోషక పక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కల్పన ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ పోషక పదార్థాలు ఆరోగ్యానికి మహాభాగ్యం అన్నారు. స్త్రీ గర్భం ధరించినప్పటికీ మొదలుకొని అంగన్వాడీ లెక్కల ప్రకారం వేయి రోజుల ప్రాముఖ్యత అనగా గర్భం దాల్చిన స్త్రీ ప్రసవానంతరం బిడ్డ వయ్యసు రెండు సంవత్సరాలు వచ్చేంత వరకు చేసే కృషి ఫలితమే వేయి రోజుల ప్రాముఖ్యతగా నరి గణించడం జరుగుతుందన్నారు. రెండు సంవత్సరాలు బిడ్డకు 80 శాతం అభివృద్ధిలో ఉంటుందన్నారు. పిల్లల బరువులు ఎత్తులపై తూనికలు కొలతలు నిర్వహించారు. పోషక పదార్థాలు విటమిన్ డీ వంటి తగు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కొత్తూరు మండల అధ్యక్షులు షకీల్, యాదమ్మ, ఆశ వర్కర్ ల శాఖ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పూలే స్మారక అవార్డు-25కు డా.చిన్నాల వెంకటేశ్వర్లు ఎంపిక

హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :



మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న శుక్రవారం సా.5కు నిజాం కళాశాల ఫిజిక్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్, బిసి సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చిన్నాల వెంకటేశ్వర్లును మహాత్మ జ్యోతిరావు పూలే స్మారక అవార్డ్-25కు ఎంపిక చేసినట్లు టీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డా.వెంకటేశ్వర్లు 1990లో మండల్ కమిషన్ వరంగల్ యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో పనిచేశారు. 2023 నుండి బీసీ సెల్ కో-ఆర్డినేటర్ గా నిజాం కాలేజీలో పనిచేస్తున్నారు. విద్యార్థులకు బీసీ సంబంధించిన విద్యా ఉద్యోగ సలహాలు ఇచ్చి వారిని జాగృతి పరుస్తున్నారు. బీసీ సెల్ తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ 2022 నుండి ఇప్పటివరకు కొనసాగుతున్నారు. నేషనల్ యూనిటీ అవార్డు-23, స్వామి వివేకానంద సేవా పురస్కారం-24 సివి రామన్ స్మార్ట్ అవార్డ్-24లు అందుకున్నారు. బిసి తెలంగాణ పోరాటయ స్వాతంత్ర సమర యోధులు, పోరాట యోధులు, బీసీ స్వాతంత్ర సమరయోధుల జయంతి వర్ధంతిలను జరిపి బీసీ విద్యార్థులను జాగృత పరుస్తున్నారు.

## ఓపెన్ నాలా డీసిల్టింగ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, ఏప్రిల్ 10 (క్రైమ్ మిర్రర్) :



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పరికి చెరువు నుండి ఆల్విన్ కాలనీ ఫేస్ 2 మీదుగా పైప్ లైన్ రోడ్డు వరకు విస్తరించి ఉన్న ఓపెన్ నాలా, వరద నీటి కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కూకట్ పల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ ఈ) డి.గోవర్ధన్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ నాలా పూడికతీత పనులను మాన్సూన్ కు ముందుగానే పూర్తిచేస్తామని అన్నారు. వేసవి కాలంలోనే పనులు పూర్తిచేస్తే వర్షాకాలంలో వచ్చే వరద నీరు అంతా సజావుగా దిగువకు వెళ్ళిపోతుంది కాబట్టి లోతట్టు ప్రాంతలవారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా, ఏఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జార్జ్ రెడ్డి 53 వ వర్ధంతి సభలను విజయవంతం చేయండి

**పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్**



చేవెళ్ల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):

ఉస్మానియా ధ్రువతార కామ్రేడ్ జార్జి రెడ్డి 53 వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ అన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలో జార్జ్ రెడ్డి వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పీ.డి.ఎస్.యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ.. ఉస్మానియా ధ్రువతార, హైద్రాబాద్ చేగువేరా కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో ఒకవైపు ర్యాగింగ్ పేరుతో గ్రామీణ పేద విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ వాళ్లను విద్యకు దూరం చేస్తున్న పరిస్థితుల్లో వారికి వ్యతిరేకంగా పోరాటం చేశాడు. మరోవైపు మతోన్మాదానికి వ్యతిరేకంగా ,మహిళలపై జరిగే లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి పోరాడిన విప్లవ , విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి అని అన్నారు. క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను, లంపెన్ గుండాల దాడులను ఎదిరించి విద్యార్థులకు అండగా నిలబడ్డారని అన్నారు. సమసమాజ స్థాపన లక్ష్యంగా ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు జార్జి రెడ్డి ని హత్య చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకై విద్యార్థులు పోరాడాలని, అయన 53వ అమరత్వాన్ని స్మరించుకుంటూ ఈ నెల ఏప్రిల్ 10 నుండి 14 తేది వరకు వర్ధంతి సభలను ఘనంగా జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, చేవెళ్ల మండల కార్యదర్శి మ్యాతరి అశోక్, సమీర్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ నాయక్ జ్ఞాపకార్థం చలివేంద్రములు ప్రారంభించిన పిఏసి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):

మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీనియర్ నాయకులు కీ!!శే!! సురేష్ నాయక్ జ్ఞాపకార్థం సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత నగేష్ నాయక్ వారి ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసారులకు అందచేశారు.ఈ సందర్బంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని,బాటసారులు ,వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని,ప్రజలందరూ ఉపయోగించుకోవాలని చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం అన్ని దానల కన్నా నీటి దానం చాల గొప్పదని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేయడం జరిగినది వేసవి కాలంలో .ప్రజలకు ఉపయోగపడేలా ఇలాంటి చలి వేంద్రలు ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని ఈసందర్బంగా చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ వారిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా పిఏసి చైర్మన్ గాంధీ అభినదించడం జరిగినది .అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలి వేంద్రలు ఏర్పాటు చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, మరియు కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

## అంబేద్కర్ ను అవమానిస్తే ఊరుకునేది లేదు - తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్




కూకట్ పల్లి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పలువురు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. బిఆర్ అంబేద్కర్ ను "అవమానించేలా" పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చింది.

ఏఐసీసీ, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ఐడిపిఎల్ చౌరస్తా లో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభినవ్ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నయకుడు గొల్లల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బొంగునూరు కిషోర్ రెడ్డి ముఖ్యయ అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గొల్ల జాన్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారని, మహాత్మా గాంధీ ఆలోచన విధానాలైన సత్యం అహింస సిద్ధాంతాలను తుంగల్లోకి తప్పుడు హామీలతో గద్దెనెక్కారని, దేశంలో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి హింసను ప్రేరేపిస్తున్నారని మహాత్మా గాంధీ ని చంపిన హంతకుడు గాడ్సేను పూజించడంలోనే బిజెపి నాయకులు ఎంతటి హింసవాదులో అర్థమవుతుందని ఆయన అన్నారు. గత 11 సంవత్సరాలుగా బిజెపి పాలనలో దేశం 50 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలు దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని కాంగ్రెస్ పార్టీ సాధించిన అభివృద్ధిని బిజెపి పార్టీకి కొనసాగించడం చేతకాక దేశంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని పెంచి ఓట్లు దండుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని, బిజెపి నాయకులు ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ రాసిన ప్రపంచంలోనే ఎంతో గొప్పదైన భారత రాజ్యాంగం స్ఫూర్తితో మహాత్ముడు బోధించిన సత్యం అహింస మార్గంలో నడిచి తిరిగి అధికారంలోకి వచ్చి భారతదేశంలో మళ్లీ సంక్షేమ పాలన అందిస్తామని సమ సమాజాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్ఎస్‌యుఐ నాయకులు కె.పృథ్వీ, ఎం.సాయి కిరణ్, అనూప్ ఉనియాల్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మౌనీష్ యాదవ్, ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్, సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బిల్లా, శ్రీశైలం యాదవ్, టోనీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## జవహర్ నగర్ లో ఈద్ - మిలాప్ కార్యక్రమంలో పాల్గొన్న పిఏసి చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి): చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి గారి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్యాగం,దయ ,సాహనుభూతి, క్రమశిక్షణ,దానాగుణాలను నేర్పే పవిత్ర రంజాన్ పర్వదినం ముగిసిన తర్వాత ఆత్మీయ కలయికనే ఈద్ మిలాప్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని,తన వంతు సహాయ సహకారాలు ఉంటాయి అని,అన్ని విధాలుగా అండగా ఉంటానని, మైనారిటీ ఫంక్షన్ హాల్ మరియు ఉర్దూ పాఠశాల అభివృద్ధి కి కృషి చేస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు . మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి వస్తే పరిష్కరిస్తానని,తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి



ఉండాలని,ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టినది అని , అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్ధనలు చేస్తారు.ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్ధనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జమయిత్ ఉల్ అన్సార్ శేరిలింగంపల్లి ఈద్ మిలాప్ సెలెబ్రేషన్స్ ప్రెసిడెంట్ మసూద్ అలీ మహ్మద్,జనరల్ సెక్రటరీ మహ్మద్ అజీజ్ ఉల్ హాక్,జాయింట్ సెక్రటరీ మహమ్మద్ అక్రముద్దీన్, మహ్మద్ జాఫర్ అహ్మద్, ట్రెజరర్ మహ్మద్ షబీర్ అహ్మద్,మహమ్మద్ బేగ్, అక్బర్ ఖాన్,యూసఫ్, అంజాద్ మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పోషకం ఆరోగ్యానికి మహాభాగ్యం..!



**నందిగామ, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):** కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో అంగన్వాడీ రత్నమ్మ ఆధ్వర్యంలో పోషక పక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కల్పన ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ పోషక పదార్థాలు ఆరోగ్యానికి మహాభాగ్యం అన్నారు. స్త్రీ గర్భం ధరించినప్పటికీ మొదలుకొని అంగన్వాడీ లెక్కల ప్రకారం వేయి రోజుల ప్రాముఖ్యత అనగా గర్భం దాల్చిన స్త్రీ ప్రసవానంతరం బిడ్డ వయ్యసు రెండు సంవత్సరాలు వచ్చేంత వరకు చేసే కృషి ఫలితమే వేయి రోజుల ప్రాముఖ్యతగా నరి గణించడం జరుగుతుందన్నారు. రెండు సంవత్సరాలు బిడ్డకు 80 శాతం అభివృద్ధిలో ఉంటుందన్నారు. పిల్లల బరువులు ఎత్తులపై తూనికలు కొలతలు నిర్వహించారు. పోషక పదార్థాలు విటమిన్ డీ వంటి తగు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కొత్తూరు మండల అధ్యక్షులు షకీల్, యాదమ్మ, ఆశ వర్కర్ ల శాఖ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మందపై కుక్కల దాడి.. 50 గొర్రెలు మృతి





**చేవెళ్ల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 50 గొర్రెలు మృతి చెందిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన అనంతయ్య గొర్రెలు కాస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం సాయంత్రం గొర్రెలను ఇంటి పక్కన మందుల కొట్టి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 47 గొర్రె పిల్లలు 6 గొర్రెలపై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. గురువారం ఉదయం లేచి చూడగా గొర్రెలు మిగతా జీవులుగా పడి ఉండడం చూసి అనంతయ్య బోరున విలపించాడు. ఈ సంఘటనలో ఐదు లక్షల వరకు నష్టం జరిగిందని తెలిపారు. అప్పటికి గొర్రెలు చనిపోయినట్లు తెలిపారు.గొర్రెలను కాస్తూ జీవనం కొనసాగి స్తున్నామని, గొర్రెల పెంపకం పైనే, మా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, ప్రభుత్వం తమకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

**-బాల నర్సింహా డిమాండ్**




**నగర్ కర్నూల్, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఏం బాల నరసింహ, ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మిక సంఘం నాగర్ కర్నూలు జిల్లా 2వ మహాసభలో అయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయంగా మారిందని ఆరోపించారు.కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్మెంట్ వైఫల్యం చెందిందని,ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు,కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని,ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిదంగా మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభ లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి మారేదు శివశంకర్,ఏఐటియుసి భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు డి.వెంకటస్వామి, చిన్నపాగ శ్రీనివాసులు,దేశముని లింగం ,సిద్దేశి విజయ్, మైబుస్,డొక్క లక్ష్మయ్య,గార్ల సత్యం, డి.శ్రీను,నూనె కురుమయ్య, లక్ష్మయ్య,బాల పిరు, పాల్గొన్నారు.

# సురేష్ నాయక్ జ్ఞాపకార్థం చలివేంద్రములు ప్రారంభించిన పిఏసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో సీనియర్ నాయకులు కీ !!శే!! సురేష్ నాయక్ జ్ఞాపకార్థం సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత నగేష్ నాయక్ వారి ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ను ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. అనంతరం చల్లని మజ్జిగను కాలనీ వాసులకు, బాటసారులకు అందచేశారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసుకోవడం చాలా అభినందించదగ్గ విషయం అని, నగరంలో రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని,చలివేంద్రం ను ఏర్పాటు చేయడం చాలా అభినందించదగ్గ విషయం అని, చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని,బాటసారులు ,వాహనదారుల దాహాన్ని తీరుస్తాయి అని,ప్రజలందరూ ఉపయోగించుకోవాలని చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం మంచికార్యక్రమం అని వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చడం గొప్ప విషయం అని, అన్ని దానల కన్నా నీటి దానం చాల గొప్పదని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేయడం జరిగినది వేసవి కాలంలో .ప్రజలకు ఉపయోగపడేలా ఇలాంటి చలి వేంద్రలు ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని ఈసందర్భంగా చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులను సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ వారిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా పిఏసి చైర్మన్ గాంధీ అభినందించడం జరిగినది .అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలి వేంద్రలు ఏర్పాటు చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, మరియు కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్.కృష్ణయ్యకు పూలే ఎక్సలెన్స్ అవార్డు-25



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** గత 50 ఏళ్లుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల పిల్లల చదువులు చదువుకోవాలని ఉద్యోగాలు చేయాలని అభివృద్ధి చెందాలని ఉద్యమాలు చేస్తూ అనేక విషయాలు అనేక విజయాలు సాధిస్తున్న ఆర్.కృష్ణయ్య సేవలకు గాను ఈ సంవత్సరం మాత్మ జ్యోతిరావు పూలే అవార్డు-25 తో పాటు రూ.1 లక్ష నగదును ప్రధానం చేస్తున్నట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని విద్యానగర్లోని బీసీ భవన్ లో సాయంత్రం 5 గంటలకు ఈ అవార్డు ప్రదానం చేస్తామని తెలిపారు.

# నోటి పరిశుభ్రతతోనే శరీర ఆరోగ్యం

**▫ పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా**



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** నోటి ఆరోగ్యంతోనే శరీర ఆరోగ్యం అని ఎండీఎస్, పీహెచ్ డీ, పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా అన్నారు. నోటి ఆరోగ్య సమస్యలు, దంతక్షయం పిల్లలను, పెద్దలను ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. పేలవమైన నోటి పరిశుభ్రత అలవాట్లు, కార్బోనేటేడ్ పానీయాల వినియోగం సమస్యకు దోహదం చేస్తాయన్నారు. దంత సంరక్షణను నిర్లక్ష్యం చేయడం నొప్పి, అసౌకర్యం, దంతాల నష్టం, ఖరీదైన చికిత్సల అవసరానికి దారి తీస్తుందన్నారు. లవంగం, వేప, అల్లం వంటి ఆయుర్వేద పదార్థాలతో సమృద్ధిగా ఉన్న డాబర్ రెడ్ పేస్ట్ ఫలకం నిర్మాణం, బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా సహజ రక్షణను అందిస్తుందన్నారు.



# శనేశ్వర దేవాలయంలో ఘనంగా వార్షిక పూజలు

**నగర్ కర్నూల్, ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి :** బిజినపల్లి మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలోని శ్రీ నందీశ్వర శనేశ్వర దేవాలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు గురువారం నాడు ఆలయ చైర్మన్ వి. గోపాలరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో మొదటగా మహాగణపతి పూజ ప్రారంభించి పుణ్యాహవాచనం, రక్షాబంధనం, నవగ్రహ పూజలు,వేద బ్రాహ్మణ అర్చక బృందం చే శాస్త్రోక్తంగా నిర్వహించారు.శుక్రవారం నాడు శనేశ్వర స్వామి వారికి 1000 కుంభాలతో నువ్వుల నూనెతో ప్రత్యేకంగా శతకుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీవారు కోరారు.పరమశివునికి ప్రత్యేక ద్రవ్యాలతో విశేషంగా అభిషేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరశేఖర్,పుల్లయ్య,ప్రభాకరచారి, అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్,ఉమ్మయ్య, మల్లికార్జున్ ,గ్రామస్తులు, భక్తులు,ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి ,మహిళలు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఆవు మృతి



**నర్వ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి ::** పిడుగుపాటుకు ఓ ఆవు మృత్యువాత పడిన ఘటన నర్వ మండల పరిధిలోని ఉందేకోడ్ గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే... గ్రామానికి చెందిన బూడిద రమణ అనే రైతు తన వ్యవసాయ పొలం వద్ద మేత కొసం ఎద్దులను గడ్డివాము వద్ద కట్టేశాడు.ఆ సమయంలో అక్కడ పిడుగు పడటంతో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.రైతు రమణ వ్యవసాయం తో పాటు పాలు అమ్ముడం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు.సుమారు రూ.70 వేల విలువ గల ఆవు మృతి చెందడంతో తాను జీవనోపాధి కోల్పోయానని రైతు రమణ బోరున విలపించాడు.వ్యవసాయమే అధారంగా బ్రతుకుతున్న తనకు ప్రభుత్వమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరుతున్నాడు.



# మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల

**క్షతగాత్రులను పరామర్శించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం పరిధిలోని బుల్లేట్పల్లి గ్రామ సమీపంలో కారు బైకు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో గాయాలైన వారికి గురువారం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దంపతులు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పదర మండలంలోని మద్దిమడుగు క్షేత్రం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ సతీమణి గువ్వల అమల క్షేత్రంలో ప్రత్యేక పూజలు గావించారు. ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు ఘనంగా సత్కరించారు. అనంతరం తిరుగు ప్రయాణంలో మద్దిమడుగు ఆలయం నుంచి అచ్చంపేటకు తరలి వస్తుండగా, యాక్సిడెంట్ అయ్యింది అని గ్రహించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల ప్రమాదంలో గాయాలైన క్షతగాత్రులను పరామర్శించి, వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించాలని అక్కడున్న ఎస్సైని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ కోరి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి



రాంబాబు నాయక్, శంకర్ మాదిగ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

# గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం సరైనది కాదు

- మండల కార్యదర్శి శంకర్ నాయక్
- ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేసిన
- నర్సాయపల్లి తండా మహిళలు



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల ధరలతో పాటు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం సరైన విధానం కాదని సిపిఎం మండల కార్యదర్శి శంకర్ నాయక్ ఆరోపించారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం నర్సాయిపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలకు మహిళలతో కలిసి సిపిఎం నాయకులు ఖాళీ గ్యాస్ సిలిండర్ తో పాటు కట్టెల పొయ్యి పైన వంటకాలు చేస్తూ, కేంద్ర ప్రభుత్వంపై నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ గతంలో 2014లో 405 రూపాయలకు సిలిండర్ ధర ఉండగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ వ్యవస్థకు లబ్ది చేకూరే విధంగా దశల వారీగా సిలిండర్ల ధరలను పెంచుతూ, నేడు సిలిండర్ ధర 930 రూపాయలకు చేరుకుందని తద్వారా పేద మధ్య తరగతుల కుటుంబాలు సిలిండర్ కొనలేని పరిస్థితి దాపరించిందని శంకర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు గ్యాస్ సిలిండర్లు ధరలు అందుబాటులోకి వచ్చేవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు వ్యక్తం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. దేశంలో కానీ రాష్ట్రంలో కానీ ఏ ప్రభుత్వాలు వచ్చిన పేదల రాతల్లో మార్పు రాలేదని ఆయన సూటిగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వ్యవస్థకు కట్టుబడి పేద మధ్య వర్గాల నడ్డి విరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించకపోతే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి బాలు నాయకులు శ్రీరామ్ కృష్ణ, లక్ష్మణ్ ,మహిళలు లక్ష్మీ, నీలా శాంత పాల్గొన్నారు

# గచ్చిబౌలి డివిజన్ లో అన్ని కూడళ్లను సుందరీకరిస్తాం

**గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి జంక్షన్,నల్లగండ్ల తెల్లాపూర్ చౌరస్తాల వద్ద చేపట్టి న సుందరికరణ పనులను విద్యుత్తు వెలుగులతో అభివృద్ధి చేసిన కూడలిలను పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీ,శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కూడలిని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని, అభివృద్ధి చేసిన జంక్షన్ను ప్రారంభించు కోవడం చాలా సంతోషకరంగా ఉందనీ అన్నారు.అన్ని హంగుల తో ,సకల సౌకర్యాలతో కూడలి ని అభివృద్ధి చేయడం జరిగింది, ప్రజలు,వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా కూడలిలను తీర్చిద్దిద్దడం జరిగిందన్నారు. చక్కటి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన పచ్చదనంతో కూడిన కూడలిలను ఏర్పాట్లు చేయడం జరిగినది, పిల్లలు, వృద్ధులు ,ప్రజలు కాసేపు సేద తీరడానికి అనువుగా,కూర్చోడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేసి,



నియోజకవర్గంలో ప్రతి కూడలి ని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గచ్చిబౌలిని ఆదర్శ డివిజన్గా తీర్చిదిద్దే దిశగా ప్రతి కూడలిని ఒక పరిపూర్ణ రూపంలో అందుబాటులోకి తెస్తున్నాం. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక నేతలు ,నాయకులు,కార్యకర్తలు,మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అభివృద్ధి కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

☐ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**అడ్డాకుల, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం అడ్డాకుల మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో 2 కోట్ల 20 లక్షల రూపాయలతో 44 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం భూమి పూజ చేశారు. కందూరు అనుబంధ గ్రామమైన గౌరీ దేవునిపల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం రామ చంద్రాపురం గ్రామంలో హైమాస్ట్ లైట్లను, నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆజాం, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండా జగదీశ్వర్, డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు తోట శ్రీహరి, మదనాపురం మార్కెట్ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, నాయకులు నాగార్జున రెడ్డి, దశరథ్ రెడ్డి, వేఘనాథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ సభను విజయవంతం చేద్దాం

☐ కార్యకర్తలు భారీగా తరలిరావాలి.

☐ దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**అడ్డాకుల. ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** ఈనెల 27 వ తేదీన వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం, రథోత్సవ సభకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి వరంగల్ సభను విజయవంతం చేయాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. గురువారం భూత్ పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో వున్నాం, అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ప్రజల కోసం పనిచేస్తున్నామని, అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలంగాణ కోసమే పనిచేస్తున్నామని వివరించారు. దేవరకద్ర నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. అనంతరం చలో వరంగల్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మాజి జెడ్ పి టి సి రాజశేఖర్ రెడ్డి, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# హనుమాన్ జయంతి సందర్భంగా శాంతి సమావేశం ఏర్పాటు:జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 10:** నారాయణపేట జిల్లాలో 12వ తేదీన హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిధిలోని అన్ని మండలాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులను, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ హిందూ మత పెద్దలతో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడి వారి సలహాలు సూచనలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మాట్లాడుతూ.... నారాయణపేట జిల్లాలో హనుమాన్ జయంతి శోభాయాత్రలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని అందుకు పోలీసు శాఖ నుండి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర సమయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కచ్చితంగా వాలంటీర్స్ ఏర్పాటు చేసుకుని ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.ముందుగా జిల్లా పరిధిలో ఎక్కడ శోభ యాత్ర నిర్వహించిన పోలీస్ పర్మిషన్, (సమాచారం) తో నిర్వహిం చుకోవాలని అందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పెద్దలు, చిన్న పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని పెద్ద సౌండ్ వచ్చే డీజే లను అనుమతించేది లేదని లౌడ్ స్పీకర్లను, బ్యాండ్, డోలు లను ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే సోషల్ మీడియాలో ఒక మతాన్ని కించపరుస్తూ పోస్టులు చేయరాదని ఎవరికి ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే తప్పనిసరిగా సంబంధిత లోకల్ పోలీసులకు, డయల్100 కి సమాచారం ఇవ్వాలని వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. సోషల్ మీడియాలో ఒక సమాచారని షేర్ చేసే ముందు జాగ్రత్తగా షేర్ చేయాలని సూచించారు. ప్రస్తుతం టెక్నాలజీ ఉన్నందున కొంతమంది కావాలని ముఖాలను మార్చి తప్పుడు పోస్టులు సృష్టిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని అలాంటి వారిపై పూర్తిస్థాయిలో జిల్లా స్థాయిలో సోషల్ మీడియా కంప్లైంట్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి వ్యక్తుల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శోభయాత్రలో ఎలాంటి అలజడి సృష్టించాలని చూసిన అట్టి వ్యక్తులు ఎలాంటి వారైనా చట్ట ప్రకారం పక్కా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు బాధ్యులుగా ఉత్సవ కమిటీ సభ్యులు ఉంటారని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యుల సూచనల మేరకు కలెక్టర్ పర్మిషన్ తో హనుమాన్ జయంతి రోజు వైన్ షాపులు బంద్ చేయడానికి చూస్తామని తెలిపారు. ప్రజలంతా కులమతాలకతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని అందుకు పోలీస్ వారి పూర్తి సహకారం ఉంటుందని మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ లు రాజేందర్ రెడ్డి, సైదులు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు, నందు నమాజి, ప్రవీణ్, కన్న శివ కుమార్, మురళీ బట్టడ్, పోషల్ వినోద్, వివిధ మండలాల నుండి విశ్వవిందు పరిషత్, బజరంగ్ దళ్ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో బిఆర్ఎస్ రజతోత్సవం నిర్వహించుకుందాం..!

## రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మాజీమంత్రి లక్ష్మారెడ్డి






**జడ్చర్ల : ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పురుడు పోసుకొని 14 సంవత్సరాల పోరాడి తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 10 సంవత్సరాలు అధికారాన్ని చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టిన ఘనత కెసిఆర్ దేనని అలాంటి పార్టీ రజతోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించు కుందామని మాజీ మంత్రి మహబూబ్ నగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం జడ్చర్ల పట్టణంలోని తన నివాసంలో ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ,రజతోత్సవ బహిరంగసభ వాల్ పోస్టర్‌ను మాజీ మంత్రి డా.సి.లక్ష్మా రెడ్డి ఆవిష్కరించారు.. అనంతరం చలో వరంగల్ వాల్ రైటింగ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి డా.సి. లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27 న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నిర్వహిస్తున్నామని అందులో భాగంగానేచలో వరంగల్ పోస్టర్ ను ఇవాళ జడ్చర్లలో ఆవిష్క రించామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 25 వ వసంతం లోకి పార్టీ అడుగు పెడుతుండడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆంధ్ర పార్టీ నాయకుల తో ఎన్నో అవంతరాలను చివాట్లను ఎదుర్కొని బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర సాధనకు 14 సంవత్సరాలు పోరాడి ఆంధ్రుల కమంత హస్తాల చెర నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందని అన్నారు. సాధించిన తెలంగాణను కెసిఆర్ ముఖ్యమంత్రి గా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని.కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం అయినప్పటికీ భారతదేశంలో మిగతా రాష్ట్రాలను అధిగమించి నెంబర్ వన్ గా తెలంగాణ నిలిచిందని అన్నారు. బిఆర్ఎస్ 25వ వసంతం లోకి అడుగుపెడుతున్న వేల పండుగ వాతావరణం లో రజతోత్సవాన్ని నిర్వహించుకుంటాంఅని వరంగల్ కి రాష్ట్ర నలుమూలల నుండి బీఆర్ఏస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉప్పెనెల తరలివస్తారన్నారు. జడ్చర్ల నుండి మూడువేల మంది సభకు వెళ్తాము.దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు. నెల 27 లోపల టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సాధన కొరకు చేసిన ఉద్యమాలను తెలంగాణ రాష్ట్రం సాధించిన తీరును సాధించిన తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధిని మరో మారు ఆయా గ్రామాల్లోని టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ప్రజలకు వివరిస్తూ రజతోత్సవ సభకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య పిఎస్సిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్ బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ లో ఈద్ - మిలాప్ కార్యక్రమంలో పాల్గొన్న పిఏసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి గారి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్యాగం,దయ ,సాహనుభూతి, క్రమశిక్షణ, దానాగుణాలను నేర్పే పవిత్ర రంజాన్ పర్వదినం ముగిసిన తర్వాత ఆత్మీయ కలయికనే ఈద్ మిలాప్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని,తన వంతు సహాయ సహకారాలు ఉంటాయి అని,అన్ని విధాలుగా అండగా ఉంటానని, మైనారిటీ ఫంక్షన్ హాల్ మరియు ఉర్దూ పాఠశాల అభివృద్ధి కి కృషి చేస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు . మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి వస్తే పరిష్కరిస్తానని,తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని,ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టినది అని , అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్ధనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్ధనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జమయిత్ ఉల్ అన్సార్ శేరిలింగంపల్లి ఈద్ మిలాప్ సెలెబ్రేషన్స్ ప్రెసిడెంట్ మసూద్ అలీ మహ్మద్,జనరల్ సెక్రటరీ మహ్మద్ అజీజ్ ఉల్ హాక్,జాయింట్ సెక్రటరీ మహమ్మద్ అక్రముద్దీన్, మహ్మద్ జాఫర్ అహ్మద్, ట్రెజరర్ మహ్మద్ షబీర్ అహ్మద్,మహమ్మద్ బేగ్, అక్బర్ ఖాన్,యూసఫ్, అంజాద్ మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్కెపల్లిలో వీర హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**చేవెళ్ల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** హనుమాన్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 12 న చేవెళ్ల పట్టణంలో నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్రకు హిందువులు పెద్ద ఎత్తున తరలిరావాలని డీలర్ మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమానికి హాజరైన డీలర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ సమాజం ఏకం కోసం నిర్వహించే వీర హనుమాన విజయయాత్రలో ప్రతి ఒక్క హిందూ బంధు పాల్గొని హిందువుల ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త నిష్ఠతో ధర్మం కోసం పనిచేయాలన్నారు. హిందువుల సంఘటితం కోసం పేద, ధనిక, నిమ్న, అగ్రవర్ణాల భేదం లేకుండా రాజకీయాలకతీతంగా హిందువులంతా సంఘటితమై నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు నరసింహారెడ్డి, కురువ నరసింహులు, అల్లం అనిల్, నరసింహులు, రుక్మయ్య, రాములు, సత్తయ్య, లింగం గౌడ్, మున్నూరు శ్రీకాంత్, కందికొండ మహేందర్, బేగరీ శ్రీకాంత్, తాటికొండ కరుణాకర్, శ్రీకాంత్ (చింటు) నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరేందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్ జన్మ దిన వేడుకలు

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమళ్ళ వీరేందర్ గౌడ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్ ల జన్మదిన సందర్భంగా మియాపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్ అధ్వర్యంలో శాలువ తో సత్కరించి వీరేందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్ లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కడుకుంట్ల రాంబాబు, పత్తి ప్రవీణ్ , నర్సింలు నాయి , ఓంకార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ ముదిరాజ్, బండారు మహేందర్ ముదిరాజ్, తిరుపతి వడ్డెరాజ్ , దినేష్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తాండ్ర రాంచందర్ గౌడ్, మన్నె విజయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## జార్జ్ రెడ్డి 53 వ వర్ధంతి సభలను విజయవంతం చేయండి

- పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్




**చేవెళ్ల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** ఉస్మానియా ధ్రువతార కామ్రేడ్ జార్జి రెడ్డి 53 వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో జార్జ్ రెడ్డి వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పీ.డి.ఎస్.యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ.. ఉస్మానియా ధ్రువతార, హైదరాబాద్ చేగువేరా కామ్రేడ్ జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో ఒకవైపు ర్యాగింగ్ పేరుతో గ్రామీణ పేద విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ వాళ్లను విద్యకు దూరం చేస్తున్న పరిస్థితుల్లో వారికి వ్యతిరేకంగా పోరాటం చేశాడు. మరోవైపు మతోన్మాదానికి వ్యతిరేకంగా ,మహిళలపై జరిగే లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి పోరాడిన విప్లవ , విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి అని అన్నారు. క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను, లంపెన్ గుండాల దాడులను ఎదిరించి విద్యార్థులకు అండగా నిలబడ్డారని అన్నారు. సమసమాజ స్థాపన లక్ష్యంగా ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు జార్జి రెడ్డి ని హత్య చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకై విద్యార్థులు పోరాడాలని, అయన 53వ అమరత్వాన్ని స్మరించుకుంటూ ఈ నెల ఏప్రిల్ 10 నుండి 14 తేది వరకు వర్ధంతి సభలను ఘనంగా జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, చేవెళ్ల మండల కార్యదర్శి మ్యాతరి అశోక్, సమీర్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్, రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర వైద్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా




**సంగారెడ్డి, ఏప్రిల్ 10 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :** రైతులకు అండగా ఉండేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని గురువారం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సింగూరు చౌరస్తా వద్ద జరిగిన జోగిపేట్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ,సభ్యుల ప్రమాణస్వీకారంలో మంత్రి దామోదర్ రాజనర్సింహా ముఖ్య అతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ,వ్యవసాయం ను పండగ గా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం.సింగూరు లిఫ్ట్ ప్రాజెక్టు శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నామని 170 కోట్లతో సింగూరు కాలువలకు సీసీ లైనింగ్ పనులను చేపడుతున్నామని అన్నారు. అందోల్ నియోజక వర్గం లో ఫార్మా కాలేజ్ , హాస్పిటల్ ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలో ఫార్మా పిజి కాలేజీని ఏర్పాటు చేస్తున్నా మనీ అన్నారు .సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాలను త్వరలో విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందబోతుంద ని చౌటకూర్ మండలానికి పీహెచ్సీ, ఆంబులెన్స్, పోలీస్ స్టేషన్, కేజీవిబి, పాఠశాలను మంజూరు చేస్తామని తెలిపారు. నర్సింగ్ కాలేజ్, హాస్పిటల్, ట్రామా సెంటర్, 30 పడకల హాస్పిటలను మంజూరు త్వరలో మంజూరు చేస్తున్నామని,ఆందోల్ నియోజకవర్గం లో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని,వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులను అనుసరించాలి. రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సంగారెడ్డి జిల్లా లోని మిగిలిన నియోజక వర్గాల్లో ఆత్మ కమిటీలను త్వరలో నియమిస్తామ మనీ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు అంజయ్య, సుహాసిని రెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అంజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆత్మ కమిటీ చైర్మన్ చైర్మన్ తిమ్మ రెడ్డి గారి మల్లారెడ్డి, 23 మంది సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ నాలా డీసిల్టింగ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పరికి చెరువు నుండి ఆల్విన్ కాలనీ ఫేస్ 2 మీదుగా పైప్ లైన్ రోడ్డు వరకు విస్తరించి ఉన్న ఓపెన్ నాలా, వరద నీటి కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కూకట్ పల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ) డి.గోవర్ధన్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ నాలా పూడికతీత పనులను మాన్సూన్ కు ముందుగానే పూర్తిచేస్తామని అన్నారు. వేసవి కాలంలోనే పనులు పూర్తిచేస్తే వర్షాకాలంలో వచ్చే వరద నీరు అంతా సజావుగా దిగువకు వెళ్ళిపోతుంది కాబట్టి లోతట్టు ప్రాంతలవారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా, ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే స్మారక అవార్డు-25కు డా.చిన్నాల వెంకటేశ్వర్లు ఎంపిక



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న శుక్రవారం సా.5కు నిజాం కళాశాల ఫిజిక్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్, బిసి సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చిన్నాల వెంకటేశ్వర్లును మహాత్మ జ్యోతిరావు పూలే స్మారక అవార్డ్-25కు ఎంపిక చేసినట్టు టీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డా.వెంకటేశ్వర్లు 1990లో మండల్ కమిషన్ వరంగల్ యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో పనిచేశారు. 2023 నుండి బీసీ సెల్ కో-ఆర్డినేటర్ గా నిజాం కాలేజీలో పనిచేస్తున్నారు. విద్యార్థులకు బీసీ సంబంధించిన విద్యా ఉద్యోగ సలహాలు ఇచ్చి వారిని జాగృతి పరుస్తున్నారు. బీసీ సెల్ తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ 2022 నుండి ఇప్పటివరకు కొనసాగుతున్నారు. నేషనల్ యూనిటీ అవార్డు-23, స్వామి వివేకానంద సేవా పురస్కారం-24 సివి రామన్ స్మార్ట్ అవార్డ్-24లు అందుకున్నారు. బిసి తెలంగాణ పోరాటయ స్వాతంత్ర సమర యోధులు, పోరాట యోధులు, బీసీ స్వాతంత్ర సమరయోధుల జయంతి వర్ధంతిలను జరిపి బీసీ విద్యార్థులను జాగృత పరుస్తున్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**అంబేద్కర్ ను అవమానిస్తే ఊరుకునేది లేదు -**

**తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పలువురు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. బిఆర్ అంబేద్కర్ ను "అవమానించేలా" పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చింది. ఏఐసీసీ, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ఐడిపిఎల్ చౌరస్తా లో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభినవ్ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నయకుడు గొల్లల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బొంగునూరు కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గొల్ల జాన్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారని, మహాత్మా గాంధీ ఆలోచన విధానాలైన సత్యం అహింస సిద్ధాంతాలను తుంగలోకి తప్పుడు హామీలతో గద్దెనెక్కారని, దేశంలో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి హింసను ప్రేరేపిస్తున్నారని మహాత్మా గాంధీ ని చంపిన హంతకుడు గాడ్సేను పూజించడంలోనే బిజెపి నాయకులు ఎంతటి హింసవాదులో అర్థమవుతుందని ఆయన అన్నారు. గత 11 సంవత్సరాలుగా బిజెపి పాలనలో దేశం 50 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలు దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని కాంగ్రెస్ పార్టీ సాధించిన అభివృద్ధిని బిజెపి పార్టీకి కొనసాగించడం చేతకాక దేశంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని పెంచి ఓట్లు దండుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని, బిజెపి నాయకులు ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ రాసిన ప్రపంచంలోనే ఎంతో గొప్పదైన భారత రాజ్యాంగం స్ఫూర్తితో మహాత్ముడు బోధించిన సత్యం అహింస మార్గంలో నడిచి తిరిగి అధికారంలోకి వచ్చి భారతదేశంలో మళ్లీ సంక్షేమ పాలన అందిస్తామని సమ సమాజాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్ఎస్యుఐ నాయకులు కె.పృథ్వీ, ఎం.సాయి కిరణ్, అనూప్ ఉనియాల్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మౌనీష్ యాదవ్, ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్, సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బిల్లా, శ్రీశైలం యాదవ్, టోనీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ఘనంగా సంస్కృతి పాఠశాల లో 15 వ వార్షికోత్సవ ఉత్సవాలు

- విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్, ఇన్స్పెక్టర్ నరసింహులు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి లోని సంస్కృతి పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుక ఉత్సవ లను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహులు ముఖ్య అతిథులు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లలు పెడదోరణ తో పోవడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా పిల్లలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాజీవ్ గృహాల ప్రాంతంలో సంస్కృతి పాఠశాల ఉన్నత విలువలతో విద్యాబుద్ధులను నేర్పిస్తుందని తెలిపారు. ఇలాంటి పాఠశాలలో చదివించడం గొప్ప విషయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ట్రాపసా గ్రేటర్ కుతుబులాపూర్ నాయకులు వినోద్ జాదవ్, వెంకటేష్, నరసింహులు గౌడ్, దయాకర్, శ్రీశైలం, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్, సంస్కృతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు గౌడ్, కరస్పాండెంట్లు ప్రవీణ్, నరేందర్, మధు, శ్యాం, స్థానిక నాయకులు వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, పరుశురాం, ప్రభాకర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇంటి పన్నులు సకాలంలో చెల్లించండి

- మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్
- దామరగిద్ద వార్డులో ఇంటి పన్ను వసూల్

**చేవెళ్ల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని చేవెళ్ల మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్ అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో దామరగిద్ద వార్డులో ఇంటి పన్ను వసూలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్ మాట్లాడుతూ... 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్ను మొత్తం 30 తేదీ వరకు చెల్లిస్తే ఐదు శాతం రాయితీ అందిస్తున్నామని తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్వార్డ్ ఆఫీసర్ సంజన, బిల్ కలెక్టర్ భీమ్ రాజ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## షాద్ నగర్ పట్టణంలో సారీ సెంటర్ ప్రారంభించిన బీసీ సేన పెద్దలు మహిళలు

**శ్రీనివాస బట్టల దుకాణంలో నాన్యమైన బట్టలు ఉన్నాయని, మహిళలు ఆనందం వ్యక్తం చేశారు**



**షాబాద్ ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)** షాద్నగర్ గంజి దగ్గర సిగ్మా శారీ సెంటర్ శ్రీనివాస్ షాప్ ప్రారంభోత్సవానికి బీసీ సేన పెద్దలు మహిళలు తదితరులు నందిగామ సదర్ శీను జిల్లా యువజన అధ్యక్షులు శివ ముదిరాజ్ అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు చంద్రశేఖర అప్ప అసెంబ్లీ యువజన అధ్యక్షులు శ్రీనివాస్ చటానిపల్లి అసెంబ్లీ మహిళా అక్షరాలు బాస వరలక్ష్మి టౌన్ కాట%శీ% భాగ్యలక్ష్మి గౌడ్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్ అసెంబ్లీ కోశాధికారి చందూలాల్ గారు ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ ఫరూక్నగర్ శీను శీను అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సౌజన్య అసెంబ్లీ ప్రచార కార్యదర్శి మమత ఫరూక్నగర్ మండల అధ్యక్షురాలు జలజ పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమ పథకాల సమస్యల పరిష్కారనికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**




**సంగారెడ్డి , ఏప్రిల్ 10 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిది:** కలెక్టర్ కార్యాలయంలో, ఇందిరమ్మ ఇల్లు, ఎల్ఆర్ఎస్, రాజీవ్ యువ వికాసం పథకం, తాగునీటి ఎద్దడి నివారణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఒక ప్రకటన తెలిపారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలైన రాజీవ్ యువ వికాసం అప్లికేషన్ లో ఇబ్బందులు తలెత్తితే, ఇందిరమ్మ ఇళ్లపై ఏదైనా సమస్యలు ఉంటే, ఎల్ఆర్ఎస్, త్రాగునీటి సమస్యలు తలెత్తితే గ్రీవెన్స్ సెల్ నంబర్ 08455 276155 నెంబర్కు డయల్ చేసి సమస్యల పరిష్కరించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. కార్యాలయ పని వేళల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

## నేడు తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** తెలుగు విశ్వవిద్యాలయము నాంపల్లిలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం తేది శుక్రవారం మధ్యాహ్నం 1 గం.లకు జరుగుతుందని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పదవి విరమణ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం ఈ సంఘాన్ని కాపాడాల్సిన బాధ్యత 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రాజెక్టు సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులపై ఉందన్నారు. కావున రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శిగా తనవంతు బాధ్యతగా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


## జోగిపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా





**సంగారెడ్డి , ఏప్రిల్ 10 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆందోల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వైద్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షట్కర్ తో కలసి గురువారం ప్రారంభించారు. నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సన్నబియ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, ప్రభుత్వం రైతుల అభివృద్ధి లక్ష్యంగా సన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత పరిమాణాలు పాటించి తెచ్చిన వరి ధాన్యానికి క్వింటాలుకు 2320/- రూపాయలతో పాటు 500/- రూపాయల బోనస్ ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షెట్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తుందని రైతులు సకాలంలో పంటలు వేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి కిరణ్ కుమార్ ,జిల్లా అదనపు కలెక్టర్ మాధురి ,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్ .జగన్ మోహన్ రెడ్డి, జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, అందోల్ జోగిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ జి. మల్లయ్య, వివిధ మాజీ వార్డ్ కౌన్సిలర్ లు ,జిల్లా కో-ఆపరేటివ్ అధికారులు జిల్లా పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, మండల ప్రజా పరిషత్ అధికారులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట శ్రీ జోగినాథ ఆలయం వద్ద శివపార్వతల కళ్యాణంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా





**సంగారెడ్డి , ఏప్రిల్ 10 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జోగిపేట శ్రీ జోగినాథ స్వామి జాతర ఉత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవంలో రాష్ట్ర మంత్రి టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ పాల్గొన్నారు. జోగిపేట జాతర ఉత్సవాల్లో పాల్గొనగా ఆలయ కమిటీ సభ్యులు శాల్వలతో ఇరువురిని సన్మానించి జోగిపేట జోగినాథ ఆలయం వద్ద పూజలు నిర్వహించగా అనంతరం కమిటీ సభ్యులు ఆలయ జ్యోతిరి లింగాల చిత్రపటాన్ని అందజేశారు. సాంప్రదాయ బద్ధంగా ఎడ్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి ఆలయ కమిటీ సభ్యులు శివశంకర్, అందోల్ జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు ,ఆలయ పూజారి భద్రప్ప సిద్ధప్ప వందల సంఖ్యలో పురుషులు, మహిళలు శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు .

## జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**: జిల్లా యస్.పి. శ్రీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి , ఏప్రిల్ 10 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి ::** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.




# రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**-దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం చాలా ఉపయోగం పడుతుంది**

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , ఏప్రిల్ 10 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసె ప్రజలకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . గురువారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ప్రాంగణం లో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేసి కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించ బడింది. ఈ కార్యక్రమంలో శ్రీ చంద్రశేఖర్ , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సర్ , శ్రీమతి మాధురి, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మేడమ్, జిల్లా రెవెన్యూ అధికారి, ట్రెసా అధ్యక్షుడు గంగాధర్, సెక్రటరీ కిరణ్ మరియు కార్యవర్గ సభ్యులు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విధుల్లో ఉన్న పోలీసుల పట్ల వ్యక్తి దురుసు ప్రవర్తన

**కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు**

**యాచారం, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** విధుల్లో ఉన్న పోలీసులతో నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూనే పోలీసులతో వింతగాను, దురుసుగాను ప్రవర్తించిన వ్యక్తిని పోలీసులు రిమాండ్ కు తరలించారు. సీఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు గురువారం పోలీసులు గుణగల్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసుల బ్లూ కోల్ట్స్ విధుల నిర్వహణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. గున్గల్ కు చెందిన కుంటి శ్రీకాంత్ (30) ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్లో ఆపరేటర్ గా వృత్తిరీత్యా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డు పక్కనే (ఏపీ 28 సిడి 5006) ఆగి ఉన్న కారు పక్కనే శ్రీకాంత్ సిగరెట్ తాగుతూ ఉండడంతో అనుమానాస్పదంగా పోలీసులు విచారించారు. విచారణ క్రమంలోనే సదరు వ్యక్తి శ్రీకాంత్ దురుసుగా ప్రవర్తిస్తూ సిగరెట్ తాగుతూనే పోలీసుల మొఖాలపై పొగను ఊదడంతోపాటు పోలీసుల సంగతి చూస్తానంటూ పోలీసులపై తన ఫోన్ విసిరి వేశాడు. ఈ ప్రాంతంలో విధులు ఎలా నిర్వర్తిస్తారో చూస్తానంటూ బెదిరించాడని పేర్కొన్నారు. ఈ విషయమై శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు స్పష్టం చేశారు.



# కృత్రిమ మేధా తో ఉజ్వల భవిష్యత్తు






**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , ఏప్రిల్ 10 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి ::** కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి చేతుల మీదుగా హత్నూర అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు కృత్రిమ మేధతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. జిల్లాలో కృత్రిమ మేధ ఆధారిత విద్యాబోధనను అన్ని పాఠశాలలలో ప్రారంభించాలనే ఉద్దేశంతో జిల్లాలోని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా గల 15 పాఠశాలలను ఎంపిక చేసి వాటిలో విస్తరింపజేసే క్రమంలో ప్రత్యేకంగా వారికి కంప్యూటర్లను అందజేయడం జరిగిందన్నారు. ఇదివరకే జిల్లాలో కృత్రిమ మేధ ఆధారిత కార్యక్రమాన్ని 33 పాఠశాలల్లో మార్చి 15న ప్రారంభించడం జరిగిందని అదేవిధంగా జూనియర్ కళాశాల విభాగంలో అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ హత్నూరకు 10 కంప్యూటర్లు అందజేసి అక్కడ జేఈఈ మెయిన్స్ ఎంసెట్ కోచింగ్ పూర్తి స్థాయిలో నిర్వహించేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ , అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మాధురి ,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం: షాద్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి

**విడతల వారీగా గ్రామాలను అభివృద్ధి చేస్తాం, ఎవరు దిగులు చెందవద్దు మహబూబ్నగర్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి**

**షాబాద్ ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి) :** సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం మండల్ మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కొందుర్గు మండల్ పులుసుమామిడి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వాలు మోసపూరితమైన వాగ్దానాలు చేసి విఫలమైందని అన్నారు. వాగ్దానాలు చేయడం వరకే గత ప్రభుత్వం పని చేసింది అమలుపరచడంలో పూర్తిస్థాయిలో విఫలమైందని అన్నారు. తద్వారా అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం మాటలతో వైకుంఠం చూపించి, అభివృద్ధిలో ఏమి చేయలేక పోయింది అని అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అతి కొద్ది రోజుల్లోనే అమలుపర్చి ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. భవిష్యత్తులో కూడా విడతలవారీగా గ్రామాలను అభివృద్ధిపరిచి సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ జహంగీర్ మాజీ డిప్యూటీ సర్పంచ్ నరసింహ, గ్రామ %దీూూ% మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, షబ్బీర్ ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ఉపాధ్యక్షులు సిర్ప మల్లయ్య ,శ్రీనివాస్ రెడ్డి,మీర్జాపురం వెంకటయ్య,జాకీర్, మరియు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో ఇంటి నుండి వెళ్లిపోయిన గృహిణి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 10( ప్రజా జ్యోతి ) :** భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న గొడవ కారణంగా గృహిణి ఇంటి నుండి వెళ్లిపోయిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీ మెగా సిటీ స్కూల్ సమీపంలో గొడ్డేటి రాజు,సంతోష దంపతులు నివసిస్తున్నారు. వీరికి వివాహం జరిగి 17 సంవత్సరాలు అవుతుంది. వీరికి ఇద్దరు సంతానం కలరు. ఈ క్రమంలో గొడ్డేటి సంతోష ఈనెల 8న ఉదయం తన భర్త గొడ్డేటి రాజుతో గొడవ పడి ఇంటి నుండి వెళ్లిపోతా అంటూ బయటకు వెళుతుండగా భర్త ఎంతగా వారించిన వినిపించుకోకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. దీంతో తన భార్య ఆవేశంలో ఉండి వెళ్లిపోయి ఉంటుందని, కోపం తగ్గిన తర్వాత తిరిగి వస్తుందిలే అని అనుకున్నాడు. రెండు రోజులు గడిచినా కూడా తన భార్య ఇంటికి చేరుకోకపోవడంతో గురువారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



# రామాలయం నిర్మాణానికి గౌడ సంఘము వారు 50000వేల రూపాయలు విరాళం

**షాబాద్ ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** హైతాబాద్ గ్రామ గౌడ సంఘము వారు హైతాబాద్ గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం నిర్మాణానికి 50000 రూపాయలు విరాళాము శ్రీరామ్ రాఘవేందర్ గారికి ఇవ్వడం జరిగింది ఈటి కార్యక్రమము లో గౌడ సంఘం అధ్యక్షులు మట్ట నారాయణ గౌడ్ కొండ రాజు గౌడ్ మట్ట శేఖర్ గౌడ్ కొండ సురేష్ గౌడ్ ఎంజమూరి సత్యనారాయణ గౌడ్ కందికొండ వెంకటేష్ గౌడ్ కందికొండ నరేష్ గౌడ్ ఇంజమూరి నరేష్ గౌడ్ మరియు గౌడ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యయత్నం

**సి పి ఆర్ చేసి ప్రాణం కాపాడిన పోలీస్**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 10:** ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు ప్రయత్నించిన చేదు ఘటన శివ్వంపేట మండలం దేవయ్యగూడెం తండాలో చోటుచేసుకుంది,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవయ్య గూడెం తండాకు చెందిన లున్సవత్ రాజు మద్యం మత్తులో తండ్రితో గొడవపడి ఇంట్లోకి వెళ్లి ఆత్మహత్యకు యత్నించాడు,కుటుంబ సభ్యులు పోలీస్ లకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన పోలీసులు సంఘటన స్థలం కి చేరుకొని తలుపులు పగలగొట్టి రాజు ను కిందికి దింపారు,సి పి ఆర్ చేసి మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి హాస్పిటల్ తరలించారు, బాధితుడు కుటుంబ సభ్యులు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

## నీటిమట్టం పెంచేందుకే నీటి నిల్వ గుంతలు (ఫాంపాండ్)

**మాల్ లో నీటి నిల్వ గుంతల పనుల పరిశీలన**

**యాచారం, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించేలా నీటి నిల్వ గుంతలు (ఫాం పాండ్) తీసేలా ఉపాధి హామీ సిబ్బంది త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మాల్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీలు కొనసాగిస్తున్న నీటి నిల్వ గుంతల పనులు ఎంపీడీవో సంబంధిత అధికారులతో పరిశీలించారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో దాదాపు 50 లేదా 60 వరకు నీటి నిలువ గుంతలు ఉపాధి హామీ కూలీలు పూర్తి చేశారని అన్నారు. మొత్తం 100కు పైగా నీటి నిల్వ గుంతలను తీయించే ఆలోచనలో ఉన్నామని అన్నారు. వర్షాకాలంలో ఈ నీటి గుంతలు బోరు బావుల్లో భూగర్భ జలాల నీటిమట్టం పెంచేందుకు దోహదపడేలా ఉంటాయని అన్నారు. దాహంతోనున్న మూగజీవాల దప్పికను తీర్చేందుకు ఈ గుంతలు దోహదకారిగా ఉండనున్నట్లు పేర్కొన్నారు. కొలతల ప్రకారం పనులను నిర్వహించి వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ లింగయ్య, టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణమాచారి, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.



# ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి

**రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ప్యాడి క్లీనర్ ద్వారా**
**ధాన్యాన్ని పరిశుభ్రం చేసి విక్రయించాలిదమద్దతు ధర పొందాలి**
**వరి కోతల ప్రకారం సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం**
**నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు**
**స్వయంగా తూర్పాల్ మిషన్ లో వడ్లు పోసి ధాన్యాన్ని శుభ్రం చేసిన**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు**
**పాతూరు ఐ.కె.పి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీలో కలెక్టర్ రాహుల్ రాజ్**






**మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ 10:** రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా పరిశుభ్రం చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మద్దతు ధర పొందాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మెదక్ మండలంలోని పాతూరులో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో వసతులను పరిశీలించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రంలో కలెక్టర్ , రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు ప్యాడి క్లీనర్ మిషన్లో వడ్లు పోసి శుభ్రపరిచారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు ఈసారిముందు గానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని వెల్లడించారు. జిల్లాలో రబీ సీజన్ కు గాను 480 కొనుగోలు కేంద్రాల ద్వారా వడ్లను కొనుగోలు చేయడం జరుగు తుందని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్స్ అందుబాటులో ఉంచామని రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, ప్యాడి క్లీనర్ల ద్వారా శుభ్రపరచుకుని తేమ శాతం 17 ఉండేలా చూసుకుని విక్రయించిన ఎడల మద్దతు ధర లభిస్తుందని సూచించారు. తక్కువ టైంలోనే ధాన్యం డాడీ క్లీనర్స్ ద్వారా శుభ్రం చేయవచ్చని క్షేత్రస్థాయిలో స్వయంగా తెలుసుకోవడం జరిగిందని రైతులు ఇట్టి విషయాన్ని కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా ధాన్యాన్ని శుభ్రపరుచుకోవాలి అన్నారు.ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు . రూ.2320 సాధారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు. జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఇక్కడ అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఐకెపి మహిళలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



